


బొజ్జమ్మ అన్న పేరు పాత చింతకాయ పచ్చడిలా ఉండొచ్చు. ఆ పేరు వినగానే యాభైయేళ్ల ఆడవాళ్లు గుర్తుకు రావొచ్చు. కాని ఈ పద్దెనిమిదేళ్ల పడుచు పేరు మాత్రం అదే. వాళ్ల తాతలు జమీందార్లు అంచేత అమ్మమ్మలు కూడా జమీందారిణులవడంలో ఆశ్చర్యం లేదు. తాతల పేర్లు మనవలకీ, అమ్మమ్మల పేర్లు మనవరాళ్ళకీ ఆస్తులతోపాటు రావడం వంశ పారంపర్య హక్కులాంటిది. అలాగే ఈవిడ అమ్మమ్మ పేరు బొజ్జమ్మన్నారావు. రావడం ఆ వేరే అయినా పిలవడంలో సౌకర్యం కోసం అది బొజ్జమ్మగా రూపాంతరం చెందింది.

బొజ్జమ్మకి పేరుతోపాటు ఇంకో ఏభై మంది మరో ఏభై ఏళ్ళపాటు అజీర్తి రోగం వచ్చేలా తిన్నా తరగని ఆస్థుంది. తిరగడానికో లారీ లాంటి చిన్న కారుంది. కాలేజీలో అయిపోని చదువుంది. బతికుండి ప్రాక్టీసు చెయ్యని తండ్రి లాయరున్నాడు. ఆయనకి యీవిడ నోట్లో మాట బయటకి రాకముందే అమలుపరిచే మంచి మనసుంది.

ప్రపంచంలో రకరకాల మనుషులకి రకరకాలైన సరదాలు, ఇష్టాలూ ఉంటాయి. కొందరికి కొబ్బరుండలంటే ఇష్టం ఉండొచ్చు. కొందరికి కొత్త బట్టలంటే ఇష్టం ఉండొచ్చు. కొంత మందికి సింహాలంటే ఇష్టం ఉండొచ్చు. ఇంకొంత మందికి సీతాకోక చిలకలంటే ప్రేమ కలగొచ్చు. కాని సాధారణంగా చాలా మందికి కుక్కల్ని పెంచడం అన్న సరదా చాలా పెద్ద హాబీ లాంటిది. బొజ్జమ్మకీ ఆ సరదా ఉంది. కాని ఒకేరకమైన ఇష్టంలో మళ్ళీ చాలా రకాల ట్విస్ట్‌లుంటాయి. ఫర్ ఎగ్జాంపుల్ కొంత మందికి పెసరట్లంటే

ఇష్టం ఉందనుకుందాం. వాళ్ళంతా పెసరట్లు ఒకేలా ఉంటే అంత యిదిగానూ ఉంటారనుకోవడం చాలా పొరపాటు. కొంతమంది ఉత్త పెసరట్లు, ఇంకొందరు దాన్ని ఉప్మాతో కలిపి, మరికొందరు అందులో అల్లం, జీలకర్ర, ఉల్లి ఎక్కువగా వేసి తినడం అంటేనూ ఎలాగయితే తేడాలు చూపిస్తారో అయ్యదేరీతిని శునకములను పెంచుటయందు కూడ అనేక తెగలవారు కలరు. అల్సేషియనులవారు, వేటకుక్కలవారు, బుల్‌డాగులవారు, ఊరకుక్కలవారు, బొచ్చుకుక్కలవారు అందు ముఖ్యులు. అయితే బొజ్జమ్మకి దీంట్లో చివరగా చెప్పిన బొచ్చుకుక్క లెగకి రాణీ లాంటిది. ఆమెకి బొచ్చుకుక్కలంటే ఎంత ప్రాణం అంటే హఠాత్తుగా భగవంతుడే గనక ప్రత్యక్షమై నీకు జన్మరాహిత్యాన్ని ప్రసాదిస్తానంటే ఆమె కళ్ళనీరు పెట్టుకొని తనకింకొక్క జన్మలో బొచ్చుకుక్క జీవితాన్ని యివ్వాల్సిందని ప్రాధేయ పడుతుందనడంలో అతిశయోక్తి ఉండదన్నవారని అమ్మ శక్తి తిని వేయును.

అందువల్ల యీనాడు బొజ్జమ్మ దగ్గర కొంచెం రక్తమాంసాలు, ఒక ప్రాణం. ఇవన్నీ కనపడనంత బొచ్చు ఉన్న ఓ కుక్క ఉంది. అయితే ఇది కేవలం బొచ్చుకుక్కగా పిలువబడదు. దీనికి పేరుంది. ఆ పేరు పెట్టడానికి బొజ్జమ్మ చాలా కష్టపడింది. చరిత్రలు చూసింది. పురాణాలు చదివింది. పెద్దల్నడిగింది. పిన్నల్ని బతిమాలింది. చివరికి ధీరోదాత్తంగా ఉంటుందని 'సీజర్' పేరు స్థిరపరిచింది. ముద్దుగా 'సీజూ' అనీ, మరీ ముద్దొచ్చినప్పుడు (సాధారణంగా వచ్చేది) 'జూ' అనీ పిలుస్తుంది.

అయితే రోజులన్నీ ఓలాగే ఉండవు. ఎంతమంచి వాడికైనా కష్టాలు తప్పవు. అలాగే బొజ్జమ్మ కూడా వచ్చింది. మనసు భూకంపం వచ్చినట్లు తల్లడైంది. యుద్ధంలో ఓడిపోయి ఖైదీగా చిక్కిన నెపోలియన్ కాని, భార్యా పిల్లల్ని రాజ్యాన్ని కోల్పోయిన హరిశ్చంద్రుడు కాని, అశరీరవాణి మాటలు విన్న కంసుడు కాని అలా అయిపోయుండరు. అందుకు కారణం ఆవిడ పరీక్ష పోవడం దొంగలు సునసున్ని లేక యింట్లో వస్తులిన్న ఎత్తుక పోవడం. తండ్రికి జబ్బు చెయ్యడం లాంటివేమీ కాదు. ఆమె ఆరాధ్య జజంతువు సీజర్ రెండు రోజుల నుంచి తిన్న మాంసాహారాలు, బ్రిటానియా బిస్కత్తులు. శ్రేష్ఠమైన పాలు కడుపులో ఉంచుకోక గర్భిణీ స్త్రీలా వాంతులు చేసుకోవడమే అందుక్కారణం అయితే అందుక్కారణం తెలియని బొజ్జమ్మ రెండురోజులపాటు నిద్రాహారాలు మాని, కాలేజీని తాత్కాలికంగా మూసేసి హుమయూను పక్కన బాబరులా దానిప్రకనే గడిపింది. అయితే ఫలితం లేకపోవడం వల్ల వెంటనే దాకిని ప్రత్యేకటుడినిచ్చిపశువులాస్పత్రికి పంపించింది.

అయితే తిరిగొచ్చిన సీజరుకి పాత జబ్బుపోయి దాని స్థానే కొత్త జబ్బు ప్రవేశించింది. ఈ జన్మలో ఉన్నవాడికి హఠాత్తుగా పాత జన్మ జ్ఞాపకం వచ్చినట్లుగా మారిపోయింది. ఇంట్లో మనుషులందరినీ బొజ్జమ్మతోసహా చూసినపుడు వింతగా మొరగటం మొదలుపెట్టింది.

ఆమెకీ మార్పు ఆస్కారు ఎవార్డు వచ్చిన ఇంగ్లీషు సినిమాలా అర్థంకాకుండా పోయింది. అంతే కాక అది తన వాసన కూడా చూట్టం లేదన్నీ బెంగ పుస్తకానికి పట్టిన చెదలా పట్టుకొంది.

అయితే కొన్నాళ్ళకి ఎలాగయితేనేం మళ్ళీ ఇద్దరి మధ్య స్నేహ సంబంధాలు నెలకొన్నాక దాన్ని ఒళ్ళోకి తీసుకొని పసిపిల్లవాడిలా నిమిరే కన్నతల్లిలా దాన్ని తమిడి చూసిన బొజ్జమ్మకి వెంటనే షాక్ తగిలినట్లయింది.

''అవును అది తన సీజరు కాదు. తన సీజరుకి ఎడం చెవికింద చిన్న మచ్చ ఉండేది. ఈ నకిలీ సీజరుకిలేదు. తన 'జూ' కుడి కన్ను దగ్గర కొంచెం బొచ్చు ఊడిపోయి ఉండేది. కాని యీ దూ కేటు కలా లేదు. కాని ఏమిటిది? ఎలా జరిగింది? వైద్యంచేస్తే వికారాలు పోత యి కాని ఆకారాలు మారతాయని ఎక్కడా లేవే కాబట్టి అక్కడే ఆస్పత్రిలోనే ఏదో జరిగింది ఎవరో తన ఒరిజినల్ని ఎత్తుకు పోయారు, బహుశా స్పై సినిమాల్లోలాగ డిటెక్టివ్ నవల్లో లాగ ఏ వెయ్యిరూపా యలో దీని కడుపుకి కట్టి పలానా చో వదుల్తే తన సీజర్ని తనకిస్తామని ఎ రేనా దుండగులు అనడానికి చేసుండొచ్చు ఆ అభిప్రాయం కలిగేక అటువంటి ఉత్త రం కోసం ఎదురు చూసింది. కాని అవేమీ జరక్క పోడంవల్ల చేయగలిగిం దేమీ లేక 'ఏ బొచ్చుకుక్క అయితేనేమి'




అన్న వేదాంతాన్ని అవలంబించి దీంతోనే సర్దుకోవడం మొదలు పెట్టింది. (దాని జ్ఞాపకాలు మరుపురాకపోయినా)

## 2

సాధారణంగా ఎదిగిన పక్షులు గూళ్ళలోంచి ఎగిరిపోతాయి, ఎదిగిన మగపిల్లలు ఉద్యోగానికి వెళ్ళిపోతారు; అలాగే ఎదిగిన ఆడపిల్లను అత్తారిళ్లకు వెళ్లడం పరిపాటి. బొజ్జమ్మ నాన్నగారికి ఆమె (కుంపట్లకాలం పోవడం వల్ల) గుండెలమీది గాస్ స్టవ్‌లా ఉందని అనిపించింది, అందువల్ల ఆయన జీవితంలో చేసే ఈ ఒక్క పనైనా బాగా చేద్దామన్న ఉద్దేశంతోటి తన కారుకి కొత్త టైరులరిగేలా తిరిగాడు, అయి తేవచ్చిన సంబంధాలన్నిటిని బొజ్జమ్మ టెన్నిస్‌లో అవతలివాడి బంతిని ఇవతలవాడు స్మాష్ కొట్టినట్లు తిరగ్గొట్టేసింది. అయినా అవి ఓపికున్న ఆటగాడి బంతుల్లా) బంగాళాఖాతంలోని వాయుగుండాల్లా) రావడం మానలేదు.ఈ ఆటలో బొజ్జమ్మ తండ్రి నోరులేని ఎంపైర్ అయిపోయాడు.

అయితే అన్ని సంబధాల్లోకి ఒక్క నంబంధం మాత్రం ఆయనకి చాలా బలమైన కేసులా కనబడింది. ఆ కుర్రవానిపేరు శివరావు. పేరుకి బూడిద రాసుకునే వాడైనా అతను బంగారంలాంటి ఉద్యోగం . చాలా ఆస్థి; చచ్చిపోయిన బంధు బలగం ఉన్నవాడు. జనరల్‌గా మగవాడికి అందం అక్కరలేదని అభిజ్ఞుల అభిప్రాయమైనా అందంగా ఉండడం అతని తప్పుకాదని మాత్రం వారు ఒప్పుకోక తప్పదు. అందువల్ల బొజ్జమ్మ తండ్రి బొజమ్మని ఒక్కసారి హీరో ఛాన్సిమ్మని బతిమాలే చవక నటుడిలా బతిమాలి పెళ్ళి చూపుల్ని జరిపించేశాడు ఈ సంబందంలో ఆనంగీకారాని కారణాలు కానీ అంగికారానికి అర్ధంలేని బొజ్జమ్మ కికన పడలేదు, కాని అంతకుమించి అతన్ని చూడగానే యీ నకిలీ సీజరెందుకలా పెళ్లి పెద్దెలా హడావిడిగా తిరిగిందో మాత్రం అర్థం కాలేదు.

## 3

ఒకరోజు మధ్యాహ్నం ఇంగ్లీషు సినిమా మేట్నీకి వెళ్ళిన బొజ్జమ్మకి హాల్లో శివసాక్షాత్కారం జరిగింది. సినిమా వదిలేక అతనామె పాదధూళి తనింట్లో పడెయ్యమని మర్యాదగా అడగడం ఆమె కూడా మర్యాద కోసం వొప్పుకోడం జరిగేయి.

అయితే ఇంట్లోకి వెళ్ళగానే మాత్రం అచ్చు సీజరు (నకిలీ) లాంటి బొచ్చు కుక్క ఆమె చుట్టూ సూర్యుడి చుట్టూ తిరిగే భూమిలాగ తిరుగుతూ మూలుగుతు గెంతడ మొదలెట్టింది. ఆ జాతిమీద తనకున్న అవ్యాజాను రాగాన్ని పురస్కరించుకొకి ఆఫీసరింటికెళ్ళి చొంగ కార్తున్న వికారపిల్లడిని ఎత్తుకున్న గుమాస్తాలా కాకుండా. చాలా సహజంగా ఎత్తుకుంది. కుతూహలం కొద్దీ పరీక్షించిన ఆమెకి తన గుండె హఠాత్తుగా ఎడమనుంచి కుడివైపుకి మారినట్లునిపించింది. తనున్న ఈ శివుడి ఆశ్రమం హఠాత్తుగా నిజం కైలానంగా మారినట్లనిపించింది' కారణం ఆమె చేతుల్లో ఒదిగిపోతున్నది ఆమె

ఒరిజినల్సీజరు. ఆమె ఆనందం ఒక్క సారి పగిలిన కుండలోని నీళ్ళలా ప్రవ హించబోగా అతికష్టమీద నిగ్రహించు కొని అతనితో'

"మీ కుక్క చాలా మంచిదండి.కొత్త వాళ్ళని చూసి కూడా అసలు అరవదు" అంది.

"అవునవును అలాగే ఉంది. ఇది పూర్వం నన్ను చూస్తే ఏంద్రొకత్సని చూచిన సింహంలా ఉండేది. కాని ఇపుడు ఏనుగును చూచిన సింహంలా చూస్తోంది పోనీలెండి కనీసం మిమ్మల్నయినా గౌర వించింది" తపించాడు శివరావు.

"ఎప్పట్నుంచీ నండీ యిలాగ? ప్ర శ్నించింది.

ఆ మధ్య దానికి జబ్బు చేస్తే హాస్పి టల్ కి పంపించానండి, ఆయనేం చేశాడో తెలీదుగాని కొండ నాలుక్కిమందిస్తే ఉన్న నాలుక కూడా ఊడిందని యిలా తయా రయ్యింది.

దాంతో బొజ్జమ్మ సందేహాలన్నీ తెలుగు సినిమా చివరిసీనులో హీరోమీద హీరోయిను కున్న అనుమానాలు పటా పంచలయినట్లు విడిపోయాయి' కాసేపె లాగో అతనితో మాట్లాడింది,

"ఇంక వెళ్లొస్తానండి" అని చెప్పి కణ్వాశ్రమాన్ని వీడలేక వెళ్ళిన శకుం తల్లా సీజర్ను వదల్లేక వదల్లేక ఇంటికి వెళ్ళిపోయింది.

ఆరోజు రాత్రి ఆమెకి నిద్రపట్టలేదు' "అయితే అదన్నమాట అసలు కథ. అందుకే ఇలా అయ్యింది. తనింట్లో ఉన్న నకిలీయే అతడన్నమాట. పోనీ ఇప్పటికైనా అతనితో జరిగిందంతాచెప్పి మళ్ళీ తన సీజర్ని తను తెచ్చుకుని దీన్ని తనికిచ్చేస్తే. కాని అలాగయితే ఇది తన కుండదు' ఎంత తను చిన్నప్పట్నించి పెంచకపోయినా ఇది మాత్రం తనంటే ఎంతో ప్రేమగా ఉంటోంది. చూస్తూ, చూస్తూ ఎలా వదులుకొనేది. అయితే మరెలా? అవ్వా కావాలి, బువ్వాకావాలంటే ఎలా కుదురుతుంది" అని మనసులోకి ఏపాయింటూలేక అవస్థపడుతున్న లాయ రుకి కేసులో అతి ముఖ్యమైన పాయింటా తట్టినట్లు మెరుపులాంటి ఆలోచన వచ్చి నది. "పోనీ అతన్ని పెళ్ళాడేస్తే అవును అంతకు మించి వేరే మార్గంలేదు. అందు లోనూ అతనేమీ కురూపికాడు. ముష్టివాడు కాడు పైపెచ్చు బొచ్చుకుక్క లంటే ప్రేమున్న వాడు. అంతా సంతోషిస్తారు. తన కోరికా నెరవేరుతుంది" అన్న నిశ్చ యానికి వచ్చింది.

# 4

మొదటి రాత్రి గదిలో కొచ్చిన బొజ్జ మ్మని బుజ్జగించిన శివరావు.

"నువ్వు నన్ను కాదంటావేమో అను కున్నాను. అందర్ని కాదన్న నీకు నాలో కనబడ్డ ప్రత్యేకత ఏమిటి'. అని అడిగేడు

"మిమ్మల్ని చూసికాదు మీ కుక్కని చూసి" అన్న బొజ్జమ్మ మాటలోని నిజం అర్థంకాని శివరావు ఆమెతోని హాస్యానికి ఆనందించేడు. *